## కులగణను పక్కదారి పట్టించే యత్నాలు





PCW

తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది?: కవిత





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 49 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 18 ఫిబ్రవరి 2025




☛ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో సత్వర చర్యలు☛అధికారులతో సమీక్షించిన సీఎం రేవంత్

## కొత్త రేషన్ కార్డుల జారీకి

# సిఎం ఆదేశం

**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాలో వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో పౌరసరఫరాల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, కొత్త కార్డుల జారీపై అధికారులతో చర్చించారు. అలాగే.. ప్రభుత్వం జారీ చేయనున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే.. వచ్చే ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీమళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని.. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జనవరి 26న కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను తెలంగాణ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం వివరాలు 2లో

# ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

- రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు
- అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక



**న్యూఢిల్లీ,17 (పిసిడబ్ల్యూ న్యూస్):**దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాం తాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి.దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వివరాలు 2లో



## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

☛దండలు మార్చుకున్న కెసిఆర్ దంపతులు

**గజ్వెల్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** గజ్వెల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ పెళ్లికి హాజరైన కెసిఆర్ దంపతులకు అక్కడ అనుకోని ఘటన ఎదురయ్యింది. సోమవారం కెసిఆర్ బర్త్‌డే కావడంతో నిర్వాహకులు దండలు తెచ్చి ఇవ్వడంతో కెసిఆర్ దంపతులు పరస్పరం మార్చుకున్నారు. ఇకపోతే కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక వివరాలు 2లో

## కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్



**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వ జన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ వివరాలు 2లో



## కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

- ముస్లింలను తొలగిస్తేనే బిజెపి ఆమోదిస్తుది
- కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టీకరణ

**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):**కులగణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కొంటోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతామంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా? అని ఆయన వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని, ముస్లింలను తొలగించి బీసీ జాబితా పంపితే వివరాలు 2లో

## కుల సంఘాలకు హైకోర్టు షాక్

☛ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్

☛మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం





## కులగణన సర్వేను ఉపయోగించుకోండి

☛మరోమారు కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుల గణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ప్రజలకు ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు. తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం జరగాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్దత చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం స్పష్టం చేశారు. కులగణనలో పాల్గొనని వివరాలు 2లో

## కొత్త సిఇసి ఎంపికపై ప్రధాని అధ్యక్షతన కమిటీ భేటీ

☛రాష్ట్రపతికి పేరును సిఫారసు చేసిన ప్రభుత్వం

☛సమావేశం వాయిదాకు కాంగ్రెస్ పట్టు




**న్యూఢిల్లీ,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ గా జ్ఞానేశ్వర్ నియామకం ఖరారైనట్లు సమాచారం. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ పదవి కాలం మంగళ వారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సీఈసీని ఎంపిక చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది.కొత్త సీఈసీగా జ్ఞానేష్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ పదవి కోసం కేంద్రం ఓ జాబితాను సిద్ధం చేయగా.. అందులో జ్ఞానేష్ కుమార్ పేరు ముందు ఉన్నట్లు తెలుస్తోంది. 1988 బ్యాచ్‌కి చెందిన కేరళ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన ఈ జ్ఞానేష్ కుమార్ వయస్సు 61 సంవత్సరాలు. సిఇసి ఎంపికపై ప్రధాని మోదీ నేతృత్వంలో న్నత స్థాయి కమిటీ భేటీ నిర్వహించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విపక్ష నేత రాహుల్ గాంధీలు పాల్గొన్న ఈ సమావేశంలో తదుపరి సీఈసీ పేరును ఎంపిక చేసి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేసినట్లు సమాచారం. రాష్ట్రపతి ఆమోదం తరవాత కొత్త సీఈసీకి సంబంధించి ఓ ప్రకటన వెలువడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీకాలం ఫిబ్రవరి 18తో వివరాలు 2లో



## ఆర్టీసీ ప్రయాణికులకు మరో గుడ్‌న్యూస్

☛తెలంగాణ టు బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు 10శాతం రాయితీ

**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోగుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటికే తెలంగాణలో మహాలక్ష్మీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. ప్రయాణ ఛార్జీలో ఏకంగా 10 శాతం రాయితీని ప్రకటించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదు. తెలంగాణ నుంచి బెంగళూరుకు ప్రయాణించే వారికి టిక్కెట్ ధరలో పది శాతం రాయితీ కల్పిస్తున్న ప్రకటించింది. బెంగళూరు రూట్‌లో వివరాలు 2లో

PCW తెలుగు దినపత్రిక
మంగళవారం 18 ఫిబ్రవరి 2025

## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

(మొదటి పేజీ తరువాయి)

నేతలు కేసీఆర్ ను కలవడానికి వచ్చారు. కేసీఆర్ ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ ఇవాళ ఫిబ్రవరి 17న 71వ పుట్టిన రోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.. కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంత్రి పొన్నం, ఏపీ డిప్యూటీ సీఎం పవన్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి నారా లోకేష్ కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కూడా కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు బీఆర్ఎస్ నేతలు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,కార్యకర్తలు పాల్గొన్నారు. హరీశ్ రావు, కేటీఆర్,తలసాని పలువురు నేతలు 71 కిలోల కేక్ కట్ చేశారు.

## కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే అని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో.. తెలియదని, ఐఏఎస్ లను తప్పు చేయాలని ముఖ్యమంత్రే అంటారా అని బండి సంజయ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందని, కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్.. మేధావులారా?. బాకీల సర్కార్ ను బండకేసి బాదండి.. 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోందని ఆయన అన్నారు. అంతేకాకుండా..'ఇకపై ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీనే.. ఓట్లు అడిగే బీజేపీకే ఉంది.. ఉద్యోగులు, నిరుద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు వెళ్లింది బీజేపీ కార్యకర్తలే.. ఏనాడైనా టీచర్లు, నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ కొట్లాడిందా అని అన్నారు. ..బీఆర్ఎస్ పనైపోయింది. అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయింది.. కాంగ్రెస్ తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది,.. క్రైస్తవుల్లో చాలా మంది ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను మోసం చేస్తున్నారు.. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?.. మేధావులారా?. కాంగ్రెస్‌ను ఓడించండి? బీజేపిని గెలిపించండి' అని బండి అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో సోమవారం చోటుచేసుకుంది... పోలీసుల వివరాల ప్రకారం... మండలంలోని గొట్టిగార్పల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా దవాఖానకు తరలించారు. మృతులను జహీరాబాద్ అర్జునాయక్ తాండాకు చెందిన రాథోడ్ శంకర్, పవన్‌గా గుర్తించారు. జహీరాబాద్ నుంచి సిద్ధాపూర్ తాండా లోని తమ బంధువుల ఇంటికి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్త సిఇసి ఎంపికపై ప్రధాని అధ్యక్షతన కమిటీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముగియనుండడంతో ఎంపిక కమిటీ సమావేశమైంది. అయితే కొత్త సీఈసీ ఎంపికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. సీఈసీ ఎంపిక పక్రియను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఫిబ్రవరి 19న సుప్రీం కోర్టు విచారించనున్నందున దీన్ని వాయిదా వేయాలని కాంగ్రెస్ నేత అభిషేక్ మనుసింఘ్వీ కోరారు. సీఈసీ సెలక్షన్ కమిటీ మార్గదర్శకాల్లో కొన్ని సవరణలతో ప్రభుత్వం నియంత్రణ కోరుకుంటున్న విషయం అర్థమవుతోందన్నారు. అయితే, ఈ భేటీకి రాహుల్ గాంధీ హాజరయ్యారని చెప్పినప్పటికీ.. అందులో ఏం మాట్లాడారనే విషయాన్ని మాత్రం సింఘ్వీ వెల్లడించలేదు.

## ఆర్టీసీ ప్రయాణికులకు మరో గుడ్‌న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

నడిచే అన్ని సర్వీసుల్లోనూ రానుపోనూ ఈ రాయితీ వర్తించనుంది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.160 వరకూ ఆదా అవుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ రూట్ లో టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్‌ని సంప్రదించాల్సింది సూచించారు. అయితే తెలంగాణ నుంచి చాలా మంది బెంగళూరు సిటీకి వెళ్తుంటారు. వ్యాపార పనులపై, అలాగే ఉద్యోగ రిత్యా అక్కడ పనిచేసే వారు కూడా తరచూ బెంగళూరుకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇలాంటి వారికి ఇప్పుడు టీజీఎస్ ఆర్టీస్ ప్రకటించిన ఈ రాయితీ ఎంతో మేలు కూరుతుంది.



## ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢిల్లీలో సంభవించిన భూకంపంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటించాలని, పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'దిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.

## కుల సంఘాలకు హైకోర్టు షాక్

- ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్
- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం



**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కెసిఆర్ హయాంలో వివిధ కులసంఘాలకు కేటాయించిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో కమ్మ, వెలమ, విశ్వబలిజ కాపు సంఘాలకు కేటాయించిన భూముల్లో ఇకపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఇప్పటికే నిర్మాణాలు చేపట్టి ఉన్నట్లయితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని గతంలోనే ఉత్తర్వులున్నాయనీ.. వీటితోపాటు ఇకపై ఎలాంటి నిర్మాణాలు, చేపట్టరాదని వెలమ, కమ్మ, విశ్వబలిజ కాపు సంఘాలకు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో కమ్మ, వెలమ సంఘాల కమ్యూనిటీ భవనాలకు ఐదెకరాలు, విశ్వ బలిజ కాపు సంఘం కమ్యూనిటీ భవనానికి ఆరెకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం వేర్వేరు జీవోలు జారీ చేసింది. ఈ జీవోలపై రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, న్యాయవాది సుంకర నరేష్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం కుల సంఘాలకు నామమాత్రపు ధరకే భూమిని కేటాయించిందన్నారు. ఇందులో నిర్మాణాలు జరగకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని, ఆ జీవోలను కొట్టివేయాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రభుత్వ వివరణ కోరుతూ విచారణను మార్చి 7కు వాయిదా వేసింది.

## మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది?: కవిత

- బీసీల జనాభాను కరెక్ట్‌గా లెక్కించాలనేదే తమ డిమాండ్ కవిత
- కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని మండిపాటు
- ప్రతిరోజు రాష్ట్రంలో కేసీఆర్‌ను తలుచుకోని గుండె లేదని వ్యాఖ్య



**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఒక్క సంవత్సరంలోనే తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వం వైపు ప్రజలు మొగ్గు చెబుతున్నారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజలలో విశ్వాసం కోల్పోయారని సమస్త గత ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పేందుకు వీళ్ళు ఊరుతున్నారని ఆమె ఈ సందర్భంగా కొన్ని యాడారు. మోడీ ఓసి అయితే మాకేమిటి బీసీ అయితే మాకె ఏమిటి...? ఈ రెండు ప్రభుత్వాలు బీసీ కులగణన అంశం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. తెలంగాణ కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కలపై జరుగుతున్న చర్చను పక్కదోవ పట్టించడానికి... మోదీ బీసీనా? కాదా? అనే చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని విమర్శించారు. రాహుల్ గాంధీది ఏ మతమంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆ చర్చను కొనసాగించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది? అని కవిత అన్నారు. బీసీల జనాభాను కరెక్ట్ గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అని చెప్పారు. పక్కా లెక్కలతో అసెంబ్లీలో కాంగ్రెస్ బిల్లు పెట్టాలని... దాన్ని కేంద్రంలో బీజేపీ ఆమోదించాలని అన్నారు. ఇది చేయకుండా మోదీ కులం గురించి, రాహుల్ మతం గురించి మాట్లాడుకుంటున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలను మోసం చేయవద్దని హెచ్చరించారు. వంకర టింకర మాటలు మాట్లాడుతూ ప్రజలను రేవంత్ రెడ్డి ఆగం చేస్తున్నారని దుయ్యబట్టారు. 14 నెలల పాలనలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నరకం చూపిస్తోందని అన్నారు. ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ను తలుచుకోని గుండె లేదని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే... కేసీఆర్ ను ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. అందరి ఆశీర్వాదంతో, తన శక్తియుక్తులతో రాష్ట్రాన్ని కేసీఆర్ ముందుకు తీసుకెళతారని అన్నారు.

## కులగణన సర్వేను ఉపయోగించుకోండి

(మొదటి పేజీ తరువాయి)

వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చని, దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగిందని, తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయాలన్నారు. ఎంపిడిఒ కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని పొన్నం సూచించారు. ఆ÷-లనైన్ లో నమోదు చేసుకునే వారు కులగణన కోసం ఇక్కడ క్లిక్ చేయాలని సూచించారు, కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదన్నారు. సర్వేలో పాల్గొని అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలన్నారు. ఎక్కడెక్కడ కుల సర్వేలో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు, మేధావులు ఫ్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలని, వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి సిఎం ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ ఆగిపోయింది. కొందరికి రేషన్ కార్డులు జారీ చేసి.. మరికొందరికి ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. దీంతో అప్రమత్తమైన సీఎం రేవంత్.. రేషన్ కార్డుల జారీపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎమెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు. సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ పక్రియ షురూ కానుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కమిషనర్ శాసనాలు ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుల జారీ పక్రియ అర్హులందరికీ అందుబాటులోకి రానివ్వాలని, ఈ పక్రియ త్వరగా ప్రారంభించమని ఆయన్ని కోరారు. ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న జిల్లా కేంద్రాలు మినహాయించి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ వంటి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను ప్రారంభించనున్నారు. రేషన్ కార్డుల తొలగింపు విధానంలో ఎన్నికల కోడ్ ఉనికి చాలా సమయానికి మలచేందుకు గమనించి, మొదటి సారి ఎంపిక చేయడానికి ప్రత్యుత్తరంగా జారీ లో తిరుగుబాటు పనిలో దీర్ఘ కార్యక్రమాలు ఉండాయి.

## కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.**కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల భావోద్వేగం : హరీశ్‌రావు..** కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతో మంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

## కులగణను పక్కదారి పట్టించే యత్నాలు

- రాహుల్ కులం పేరుతో బిజెపి వృర్థ రాజకీయం
- బండి వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి సీతక్క

**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):**లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ..రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టా÷-గ్గ÷ట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు. బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు. ఆదాని ఆస్తుల పెంపకం కోసం రాహుల్ పనిచేయటం లేదని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు లోనవుతోంద న్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే దేశాన్ని నిలబెడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ నిర్దేశ ప్రసంగాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలంటే బీజేపీకి పట్టదని.. ప్రజలంతా బీజేపీ నైజాన్ని గ్రహించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



# ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు




**ఏనుమాముల మార్కెట్ వరంగల్, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా 14వ డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ముందు వరంగల్ తూర్పు మాజీ ఎంఎల్ఏ నన్నపూనేని నరేందర్ చేతులమీదుగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, అపర భగీరదుడు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఐన కేసిఆర్ తెలంగాణను అభివృద్ధి పదంలో నడపడమే కాక ప్రపంచానికి తెలంగాణ కీర్తిని చాటాడని కొనియాడారు. బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్ మాట్లాడుతూ, ఆంధ్ర పాలకుల చేతిలో ఉన్న తెలంగాణ ప్రాంతానికి విముక్తి కలిగించి ప్రత్యేక రాష్ట్రం సాధించిపెట్టిన గొప్ప వ్యక్తి ఐన కేసిఆర్ పుట్టినరోజు వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు గండ్రాతి భాస్కర్, పస్తం యాదగిరి, పత్రి రాజాపోషాలు, పత్రి సుభాష్, కేతిరి సమ్మక్క, సౌరం కళ్యాణ్, సౌరం ప్రభుదాస్, సౌరం అజయ్, పసులాది మల్లయ్య, వీరాచారి పాల్గొన్నారు.

# మరిపెడ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్‌ను ఆకస్మికంగా తనిఖీ

**• మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



**మరిపెడ, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ మరిపెడ సర్కిల్ మరియు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ లోపల 5S విధానాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినంగా వ్యవహారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐ సతీష్, ఎస్.ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..

**• కరిముల్లాషా దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన పార్టీ కార్యకర్తలు...**




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని తెలంగాణ చౌక్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జనం మెచ్చిన నాయకుడు కేసీఆర్ అని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు అని కొనియాడారు, మరియు కరీముల్లాషా దర్గాలో పూల చాదర్ సమర్పిస్తూ కెసిఆర్ నిండు నూరేళ్లు ఆరు ఆరోగ్యాలతో ఉండాలని కరీంనగర్ మాజీ సుడా డైరెక్టర్ షేక్ యూసుఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసినారు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు బిఆర్ఎస్ ముస్లిం మైనారిటీ నాయకులు ప్రెసిడెంట్ షౌకత్, షాహిన్ అలీ, నవాజ్, బాబు జానీ, మాజీ రేకుర్తి గఫర్ మేరాజ్, మున్నా, నిజాముద్దీన్, రజి, మన్సూర్ తవక్కలి దర్గా ముత్తవల్లిఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

# కెసిఆర్ పాలన వస్తేనే ప్రతి పేదవాడికి న్యాయం

**• ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు**

**బయ్యారం, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కెసిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కెసిఆర్ పాలన వస్తేనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన విషయం ప్రజలందరూ చూస్తున్నారని అతి తొందరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు స్వస్తి చెప్పి వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.



# లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా కే.సి.ఆర్ జన్మదిన వేడుకలు




**హనుమకొండ, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రతీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఆదేశానుసారంగా ఉమ్మడి వరంగల్ లీగల్ సెల్ అండగా ఉంటుందని ఉమ్మడి వరంగల్ జిల్లా బి.ఆర్.ఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్ అన్నారు. సోమవారం హనునకొండ జిల్లా అదాలత్ ఆవరణ లో పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో లో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్ కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణి చేశారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రతీ బి.ఆర్.ఎస్ కార్యకర్తలకు పార్టీ ఆదేశాను సారం లీగల్ సెల్ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో లీగల్ సెల్ గౌరవ సలహాదారులు యం.సహోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీరామ్ కిరణ్ కుమార్, న్యాయవాదులు వద్దిరాజు గణేష్, శ్యాంసుందర్ రావు . తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, యం.రంజిత్, అబ్దుల్ నబి, లీగల్ సెల్ న్యాయవాదులు వేణు పటేల్ నాయిని రవి. చెన్నూరి రమేష్, ప్రవీణ్, కొండయ్య, జాషువా, సుధా, అరుణ పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం వేడుకలు

**• బిఆర్ఎస్ మండల నాయకులు**



**ఖానాపురం, ఫిబ్రవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని ఖానాపురం మండల కేంద్రంలో వికలాంగుల వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ నాయకులు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదినం సందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సూచన మేరకు ఖానాపురం మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్ వద్ద వికలాంగుల,వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా జన్మదినాన్ని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపి ప్రపంచాన్ని మన వైపు తిప్పేలా చేసిన మేధావికి తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని అన్నారు. రైతు బాంధవుడుగా, కర్షక, కార్మిక వర్గాలకు అండగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో స్వర్ణ యుగం సాధించిన కేసీఆర్ కి జేజేలు పలుకుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే ప్రజా వ్యతిరేకతలలో అగ్రస్థానంలో ఉందని అందుకే తెలంగాణ రాష్ట్రం మొత్తం మళ్లీ కెసిఆర్ సారే కావాలి అంటున్నారని గుర్తు చేశారు. ఈ బర్త్ డే కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు, మండల నాయకులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు సొసైటీ డైరెక్టర్లు గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేఎంసీ ఏడికి వినతి పత్రం అందజేసిన మేస్ కార్మికులు

**• ఆదివారం వరకు వేతనాలు చెల్లించకపోతే విధులు బహిష్కరించి ధర్నా చేస్తామన్న కార్మికులు • వేతనాలు ఇవ్వడం లేదని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన కార్మికులు**



**హనుమకొండ,ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ వైద్య కళాశాల మెన్స్, ఉమెన్స్ హాస్టల్ లో పనిచేస్తున్న 86 మంది హాస్టల్ వర్కర్స్ కు 7 నెలలుగా వేతనాలు చెల్లించలేదని ఎమ్మెల్సీ ఆలుగుబెల్లి నర్సిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం కాకతీయ వైద్య కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ కు వినతి పత్రం అందిస్తూ ఆదివారం వరకు వేతనాలు చెల్లించనీ పక్షంలో విధులు బహిష్కరించి ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ , బిట్ల రాము , జూపాక ప్రకాష్ , డి.రాణి, పల్లె రాజకుమారి , మానుపటి కవిత బరుపుటి యాకయ్య ,మంద కవిత,హన్మకొండ బాబు , సిలువేరు సుమంత ,మేకల శైలజ పి.కోమల , సుజాత ,రషీదా అరిఫ, రాణి పాల్గొన్నారు.



# శివాలయం 8వ వార్షికోత్సవంలో బిఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్విరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు పట్టణంలోని చైతన్యనగర్‌లో గల శ్రీ మహాదేవ్ మఠం శివాలయ 8వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సంజీవ రెడ్డి, బయగళ్ళ రాజు, బాల మల్లేష్, శ్రీను, సాయి, కిరణ్ పాల్గొన్నారు.

# ములుగు పోలీసుల స్పెషల్ డ్రైవ్




**మల్లంపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు సోమవారం ఉదయం మల్లంపల్లి శివారులో ములుగు పోలీసులు స్పెషల్ డ్రైవ్ నీ నిర్వహించారు పేపర్లను పరిశీలించి పెండింగ్ లో ఉన్న వాహనాల చల్లాన్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని తెలిపారు స్పెషల్ డ్రైవ్ ని ఎస్ఐ బి.రామకృష్ణ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పెద్దగట్టు లింగమంతుల జాతర



**బయ్యారం, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో జగ్గుతండ పంచాయతీ పరిధిలో పాకాల వాగు సమీపంలో పెద్దగట్టు లింగమంతుల జాతర సోమవారం భక్తులు దేవాలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. యాదవులకు ఆరాధ్య దైవమైన లింగమంతుల దేవుడికి ప్రత్యేకంగా పూల గంపలతో,గజ్జెల లాగులు ధరించి శివనామస్మరణలో లింగమయ్య ను తలుచుకుంటూ ..గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆదివారం రాత్రి భక్తులు గుడికి చేరుకొని చౌడమ్మ, నాగదేవతలకు మొక్కులు నిర్వహించారు. సోమవారం తమ బంధువులతో ఇష్టం బంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మండలంలో పలు గ్రామాల నుండి బారీ ఎత్తున తరలి వచ్చి పూజలు నిర్వహించారు.

# అక్రమ వెంచర్లలో హద్దు రాళ్ళ తొలగింపు

**కోరుట్ల,ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ ఆదేశాలతో సోమవారం మెట్ పల్లి పరిధిలోగల లేఅవుట్ లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్ల లో హద్దు రాళ్ళను తొలగించినారు కమిషనర్ మాట్లాడుతూ లేఅవుట్ లేకుండా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తున్న వాటిని గుర్తించి వెంకట్రావుపేట్ శివారు వెల్లుల్ల రోడ్డు శివా రు ఆరపేట శివారులో హద్దు రా ళ్ళను తొలగించడం జరిగిందని తెలిపినారు లేఅవుట్ లేకుండా ఎ వరు ప్లాట్లు విక్రయించిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు ఈ కార్యక్రమంలో టి పి ఓ రాజేంద్రప్ర సాద్ టి పి ఎస్ అశోక్ లింబయ్య ఎల్ముల శివకృష్ణ పాల్గొన్నారు



PCW తెలుగు దినపత్రిక



## పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

### - జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీదేవి



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్): సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వించనున్నట్లు జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గాయత్రీదేవి మట్లాడుతూ సంగారెడ్డి జనరల్ ఆసుపత్రి, పటాన్ చెరువు, జోగిపేట, నారాయణఖేడ్, జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో కంటి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మొబైల్ హెల్త్ టీమ్ వాహనాల్లో పాఠశాల నుండి విద్యార్థులను ఆయా ఆసుపత్రులకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి తదనంతరం మళ్ళీ ఆయా విద్యార్థుల పాఠశాలల్లో వారిని దింపుతారని పేర్కొన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## ఆయన అప్పుడు ఉప సర్పంచ్ ఇప్పుడు ఉపాధ్యాయుడు 2008 డిఎస్సీ అభ్యర్థి



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్): ఆయనొకప్పుడు ఉప సర్పంచ్ కానీ ఇప్పుడు ఉపాధ్యాయుడు. 2008 లో డిఎస్సీ పరీక్ష రాసిన అతను 17 ఏళ్ల తరువాత ఉప్పధ్యాయుడు అయ్యాడు. సంగారెడ్డి జిల్లా నాగిల్ గిద్ద మండలం కారముంగి గ్రామ వాసి అయినటువంటి గుండెరావు పాటిల్ తాజా డిఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయ వృత్తికి ఎన్నికయ్యాడు. పలు కారణాల వల్ల ఎప్పటికప్పుడు వాయిదా పడిన ఫలితాలు ఇప్పుడు వెలువడటం, అయన సెలెక్ట్ కావడం చాలా హర్షనీయమని అన్నారు. అప్పటి నుండి అయన ఊర్లోనే వ్యవసాయం చేస్తూనే, మరో పక్క రాజకీయాల్లో రాణించాడు.

## పటాన్ చెరువు నియోజకవర్గం స్థాయి పాస్టర్స్ అసోసియేషన్ ఏర్పాటు

### - ముఖ్య అతిధిగా హాజరైన గడీల శ్రీకాంత్ గౌడ్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):పటాన్ చేరు నియోజకవర్గం క్రిస్టియన్స్ మరియు పాస్టర్స్ అసోసియేషన్ వారి అధ్వర్యంలో పటాన్ చేరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో గ్రేస్ చర్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పటాన్ చేరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్పాస్టర్స్ అసోషియేయన్ డైరీ ఆవిష్కరించిన అనంతరం నూతంగా ఏర్పాటైన పటాన్ చేరు నియోజకవర్గ స్థాయి క్రిస్టియన్స్ మరియు పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శిలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేసారు పాస్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులు వి.ప్రశాంత్,వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్,జనరల్ సెక్రటరీ వెంకట్ రావ్, జోసెఫ్,వైస్ ప్రెసిడెంట్స్ ,జాయింట్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెలిమెల గ్రామంలో ఘనంగా బీరప్ప స్వామి, మల్లన్న స్వామి జాతర

### - ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి : కాట శ్రీనివాస్ గౌడ్

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి, శ్రీ శ్రీ కామరతి సమేత బీరప్ప స్వామి వార్ల జాతర మహోత్సవాలు ఘనంగా సాగాయి. ఈ ఉత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్

### • రాజ్యంగ ఫలాలు అందరికి అందేలా చూడడమే వారికి మనమిచ్చే ఏకైక నివాళి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,పీబ్రవరి 17,(పిసిడబ్ల్యూ న్యూస్):నవ భారత రాజ్యంగా నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్,,బి,ఆర్, అంబేద్కర్ ఈ దేశంలోని అణగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో మనకు రావాల్సిన హక్కుల సాధన కోసం పోరాడి రాజ్యంగా ఫలాలను అందరికి అందేలాచూడటమే అంబేద్కర్ రమామయి దంపతులకు మన మిచ్చే ఘన నివాళి అని దళిత బహుజన మహిళ నేతలు అన్నారు.ఆదివారందమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతీ ఆదివారం అంబేద్కర్జ్ఞాన మాల కార్యక్రమంలో భాగంగా 150వ అంబేద్కర్ జ్ఞాన మాల,రామామయి అంబేద్కర్ 127 వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత, మాజీ కౌన్సిలర్ మంగళపూరివెంకటేష్,కాంగ్రెస్ మహిళ నాయకురాలు గుజ్జుక నర్మద, మాల సంఘం మాజీ అధ్యక్షురాలు పాడుగులు రూప, ఐ జీ కాలనీ బల్ల ఈశ్వారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్ఞాన మాల సమర్పించిన అనంతరం వారుమాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు అన్ని కూడా రామమయి అంబేత్కర్ తన పిల్లలను చంపుకొని మన పిల్లల భవిషత్ కోసం అంబేత్కర్న్ మనకుచారు కనుకనే అంబేత్కర్ ఆయన రాసిన రాజ్యాంగం నుండి అందించిన ఫలాలేనని అన్నారు. ఆకలి,అసమానతలు లేని సమ సమాజ స్థాపన కోసం ఆయనఅహోరాత్రులు పోరాడి మన కోసం హక్కులను సాధించి పెట్టారని అన్నారు.ఆయన ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్ళడమే మనంఆయనకిచ్చే అసలైన నివాళి అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుకపరుశురాం,రాజీవ్ గృహ కల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోత రాజేంద్ర ప్రసాద్,మాల సంఘం పెద్దలు పాడుగుల చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగొల్లూరి రాజు,కోశాధికారి చెన్నయ్య,సభ్యులు వెంకటేష్, గౌతమ్,శ్రీనివాస్, దుబాయ్ రాజు,బిఎస్ రావు,కెవి రావు, మనోజు,వీరేశం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అపరభగీరథుడు తెలంగాణ ఉద్యమ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కీ జన్మదిన శుభాకాంక్షలు గడీల శ్రీకాంత్ గౌడ్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):బిఆర్ఎస్ అధినేత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ జన్మదిన వేడుకలో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేసిన పటాన్ చేరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పోరాటాల గడ్డపై ఉద్భవించిన వీర పుత్రుడు స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు బంగారు తెలంగాణ కోసం పాటుపడుతున్న అవిశ్రాంతి శ్రామికుడు కేసీఆర్ అని ఆయన అన్నారుతెలంగాణ రాష్ట్రం అనే కలను రాజ్యాంగ బద్ధమైన పోరాటం ద్వారా నిజం చేసి దేశంలోనే మన రాష్ట్రాన్ని దశాబ్ద కాలంలో అదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దే నని అయన జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో రుద్రారం గ్రామ బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్,మాజీ వార్డు సభ్యులు పాపి రెడ్డి,నాయికోటి శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు వెంకటేష్,మరియు కార్యకర్తలు నవీన్ గౌడ్,నరేష్ గౌడ్,కుర్మ శ్రీనివాస్,జొన్నాడ శ్రీనివాస్, ఎండీ.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వృక్షార్చనతో జన్మదిన శుభాకాంక్షలు

### • బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్

### • హరిత ప్రేమికుడు, రైతు బాంధవుడు కేసీఆర్

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):పటాన్‌చెరు పట్టణ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో హరిత ప్రేమికుడు, రైతు బాంధవుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని హరితసేన ఇంచార్జ్ కార్తిక్ ఆధ్వర్యంలో వృక్షార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్ మొక్కలు నాటుతూ, కేసీఆర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటం కీలక పరిణామం అని, ఆయన మానసపుత్రిక అయిన హరితహారం ద్వారా రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దారని కొనియాడారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగా, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నికైతేనే రాష్ట్రానికి శ్రీరామరక్ష లభిస్తుందని అభిప్రాయపడ్డారు.అంతేకాక, తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ త్యాగాలను గుర్తుచేసుకుంటూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కృషి డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు అమరేందర్, జనార్దన్, అమరేందర్ రెడ్డి, కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ప్రకటించినందుకే జోర్డాన్ బ్రూనో సజీవంగా కాల్చేశారు



కాప్రా, ఫిబ్రవరి 17 (పీసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 17/ 2/ 2025 ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో జోర్డాన్ బ్రూనో 425 వ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం జరిగింది. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ప్రారంభ సూచికగా సామాజిక ఉద్యమ నాయకులు జయరాజు, విఠల్ రావులు బ్రూనో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయరాజు గారు మాట్లాడుతూ జోర్డాన్ బ్రూనో 1548 సంవత్సరంలో ఇటలీలో జన్మించారు. ఆయన క్రైస్తవ మత బోధకుడిగా పనిచేస్తున్న సందర్భంలోనే అనేక గ్రంథాలు చదివి బైబిల్ లో చెప్పిన భూమి కేంద్ర సిద్ధాంతం తప్పని తెలుసుకొన్నారని అన్నారు. పరిశోదాత్మకంగా కృషి చేసిన ఫలితంగా భూమి కూడా సూర్యకేంద్రంగా పనిచేస్తుందని కనుగొన్నారని అన్నారు. అయితే బైబిల్ కు వ్యతిరేకంగా ఈ వాదన ఉన్నదని ఆనాటి క్రైస్తవ మత పెద్దలు బ్రూనోను చిత్రహింసలు గురిచేసి తన సిద్ధాంతం తప్పని బైబిల్ చెప్పిన భూమి కేంద్ర సిద్ధాంతం సరైనదని చెప్పమని నిర్బంధించారు. చివరకు మంటలు పెట్టి ఇప్పటికైనా ఒప్పుకోమని బలవంతం చేశారు. అయినా జోర్డాన్ బ్రూనో తన జీవితం కన్నా సత్యం నిజమని దానికోసం నేనెప్పుడూ తలవంచనని బదులిచ్చారు. చివరకు దుర్మార్గులైన మత పెద్దలు 1600 సంవత్సరంలో ఫిబ్రవరి 17వ తేదీన సజీవ దహనం చేశారు. ఇది ఎంతో దుర్మార్గమైన చర్య అని చెప్పారు. తర్వాత కాలంలో అది సత్యమని తెలిసి ప్రపంచమంతా జోర్డాన్ బ్రూనోకు నివాళులర్పించారు అని అన్నారు. అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు, జి శివరామకృష్ణ, శ్రీనివాసరావు, శారద ప్రసంగించారు. అనంతరం సబికులందరూ బ్రూనో చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొడుగు యాదగిరి రావు, విఠల్రావు, జి శివరామకృష్ణ, శ్రీనివాసరావు, జయరాజ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

### • విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి, శివాలయం దేవాలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపనల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. అనంతరం తెల్లాపూర్ లో నూతనంగా నిర్మించిన బీరప్ప, మల్లన్న స్వామి దేవాలయాల్లో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణం ఎంతో ఆవశ్యకమని అన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో దేవాలయాల నిర్మాణాలకు సొంత నిధులు విరాళంగా అందించామని తెలిపారు. దేవాలయాలతో పాటు మసీదులు, చర్చిలను సైతం నిర్మించామని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ దేవాలయాల నిర్మాణాలు సంపూర్ణ సహకార అందిస్తామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు సోమిరెడ్డి, ఉమేష్, రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చి రెడ్డి, మల్లారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, తాజా మాజీ కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలపై మల్లన్న స్వామి దీవెనలు ఉండాలి

### • జాతర మహోత్సవాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం: నీలం మధు ముదిరాజ్.. • హత్నూర మండలం పన్యాల గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం..

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్): మల్లన్న స్వామి దీవెనలు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలం పన్యాల గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గార్లతో కలిసి ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకర్రె కృష్ణ,మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, హకీమ్,ఆంజనేయులు,మందీప్,పెద్దగొల్ల మల్లేష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్, జాతర నిర్వాహకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# రంగరాజన్ పై మతోన్మాద మూక దాడిని ముక్తకంఠంతో
# ఖండించిన ప్రజా సంఘాలు, నాయకులు

**● రామరాజ్యం అంటే హింసాత్మక దాడులా? ● త్రిశూల్ పేరుతో యువతరం చేతుల్లో మారణాయుధాలు ● జైభారత్ జాతీయ ప్రదాన కార్యదర్శి రమణమూర్తి ● అసమానతలపై ధర్మపోరాటం చేయాలి ● అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి ● మతోన్మాదుల నుండి రాష్ట్రాన్ని రక్షించుకోవాలి ● కేవీపీఎస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నేతలు**





**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై రామరాజ్య స్థాపన ఆర్మీ పేరిట వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది 20 మందితో కలిసి మూకుమ్మడిగా దాడి చేయడాన్ని ప్రతీ పౌరుడు ఖండించాలని జై భారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణ మూర్తి అన్నారు.సోమవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్ లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అధ్యక్షత వహించి తీర్మాణం ప్రవేశపెట్టారు.ముఖ్యఅతిథిగా హాజరైన జై భారత్ జాతీయ కార్యదర్శి రమణమూర్తి మాట్లాడుతూ రంగరాజన్ ను బెదిరించడమే కాకుండా భయభ్రాంతులకు గురి చేశారని అడ్డువచ్చిన తన కుమారుడిపై కూడా దాడికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది దుష్ట శిక్షణ శిష్ట రక్షణ అనే పేరుతో రామ రాజ్యాన్ని స్థాపించడానికి సైన్యం కావాలని ,అందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో 27,800 గ్రామాల్లో ప్రతి టెంపుల్ నుంచి ఒక యువ సైనికుడు తమ ఆర్మీలో చేర్పించే బాధ్యత అర్చకులదేనని,తాను ఇక్ష్వాక వంశం శ్రీరాముడి వంశీయుడిని కాబట్టి ఇక్కడి దేవాలయ భూములు తమకు అప్పగించాలని, సైన్యం నిర్వహణ కోసం నిధులు ఇవ్వాలని బెదిరిస్తున్నాడని చెప్పారు. హిందూ ధర్మం కోసం చంపడానికైనా చావడానికైనా సిద్ధమని చెప్పడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమేనని చెప్పారువిరుద్ధ భావాలు కలిగిన విపక్షం పాలకపక్షం వామపక్షాలు ఖండించడాన్ని ఆయన స్వాగతించారు రామరాజ్య ఆర్మీ రాజ్యాంగేతర శక్తిగా అవతరిస్తుందన్నారు .హిందూ ధర్మం పేరిట యువకులు నిధులు,భూములు విశ్వాసాలు పేరుతో బహిరంగంగా దాడులు చేయటం ఒక సంస్కృతిగా మారిందన్నారు దీనిని మతసామరస్యం కోరే ప్రతీ ఒక్కరు ఖండించాలన్నారు వీరరాఘవరెడ్డి గతంలో ఒక జిల్లా కలెక్టర్ ను 43 సి ఆర్ పి సి ప్రకారంగా నేను అదుపులోకి తీసుకున్నానని సిఐతోనే ఫోన్ లో మాట్లాడిన పరిస్థితి ఉందన్నారు చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకొని తమ అభిప్రాయాలను ఏకీభవించని వారిపైన భౌతిక దాడులు చేయడం వెనుక ఉన్న శక్తులను బండారం బయటపెట్టాలన్నారు కేరళలో సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం దళితులను పూజారులుగా నియమించిందన్నారు రంగరాజన్ పరస్త్రీ అనే దళితుడిని భుజాల ఎత్తుకొని ఊరేగింపు చేశారని ఆ తర్వాత అర్చకుడిగా మార్చారని దీనిని జీర్ణించుకోలేక మతోన్మాద శక్తులు ఆయన పై దాడులకు ఒడిగడుతున్నారని చెప్పారు త్రిశూల్ పేరుతో భావి యువతరానికి మారణాయుధాలు కత్తులు తుపాకులు ఇచ్చి దేశాన్ని మతోన్మాద హింస వైపు నడిపించడానికి మతోన్మాద శక్తులు చేస్తున్న కుట్రలను ప్రతిఘటించాలన్నారు అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామి మాట్లాడుతూ ఉన్మాదం తలకెక్కిన వీర రాఘవరెడ్డి లాంటి వ్యక్తులు రాష్ట్రంలో దేశంలో అనేక మంది ఉన్నారని అలాంటి వారిని పౌర సమాజం ఏరివేయాలని కోరారు. వీర రాఘవరెడ్డి స్థానంలో ఒక సెక్యులర్ వాది ఓ నాస్తికుడు మాట్లాడితే గతంలో ఎన్నో దాడులు దౌర్జన్యాలు చేశారో రాష్ట్రం కళ్లారా చూసిందన్నారు.రాష్ట్రంలో 128 కుల దురహంకార హత్యలు జరిగితే ఏ ఒక్క హత్య పైన స్పందించని ఆర్ఎస్ఎస్ బిజెపి విహెచ్పి హిందూ వాహిని బజరంగ్దళ్ సంస్థలు కేవలం నాగరాజు అనే హిందువుని ముస్లింలు మత దురహంకార హత్యకు పాల్పడితే ఆ ఒక్కదానిపైనే బండి సంజయ్ ,రాజాసింగ్ లు మునేళ్ల పై లేచి రోడ్లపై కొచ్చి పెద్ద ఎత్తున విద్వేషం రెచ్చగొట్టారు.మరీ మిగతా 127 మందివి ప్రాణాలు కాదా ?వాళ్ళ తరఫున ఎందుకు మాట్లాడలేదు? పైగా మిర్యాలగూడలో పెరుమాండ్ల ప్రణయ్ ని 1కోటి రూపాయలు సుఫారీ ఇచ్చి చంపించిన హంతకుడు మారుతిరావు కు మద్దతుగా భజరంగ్ దళ్ నల్గొండలోర్యాలీ చేసిందన్నారు ఒక హిందూ మరో హిందువుని చంపితే మాట్లాడని వారు ఒక హిందువులు ముస్లిం చంపితే మాత్రమే మాట్లాడుతారా? మత ఘర్షణలు పెంచడానికి ముందుకు వస్తారని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత దేశంలో తమ అభిప్రాయాలతో ఏకీభవించని వారిపైన భౌతిక దాడులకు సిద్ధపడటం అంటే రాజ్యాంగాన్ని పౌరుల ప్రాథమిక హక్కుల్ని పాతాళంలోకి తొక్కడమేనన్నారు టి పీఎస్ కె రాష్ట్ర నాయకులు జి రాములు ఎస్వీకే కార్యదర్శి ఎస్ వినాయకుమార్ లు మాట్లాడుతూ రామరాజ్యం జైశ్రీరామ్ ఇలాంటి పదాలు భౌతిక దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు చేయడానికి ఉపయోగిస్తున్న పదాలుగా ఉండటం శోచనీయమన్నారు హత్యలను దాడులను హిందూ ధర్మం అంగీకరిస్తుందా? వారి సిద్ధాంతీలు సెలవివ్వాలన్నారు ప్రముఖ జర్నలిస్ట్ గౌరీ లంకేష్ ను హత్య చేసిన తర్వాత హంతకులు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ పరారయ్యారని చెప్పారు శ్రీరాముడు ఇండ్లపై పడి దౌర్జన్యం చేయమని భూములు లాక్కోమ్మని తనకు రాజ్యం కావాలని దానికి సైన్యం కావాలని సైన్యం ఏర్పాటు చేయండని కోరుకున్నాడా? ఆ సైన్యం కోసం డబ్బులు ఇవ్వమని ఇవ్వకపోతే చంపమని శ్రీరాముడు ఏమైనా ఆదేశించాడ అని ప్రశ్నించారు అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం డి అబ్బాస్ తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్ లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఆర్ ఎస్ ఎస్ కనుసన్నల్లోని బీజేపీ అండదండలతోటి దేశంలో మతవిద్వేషాలు హింసాత్మక మతోన్మాద దాడులు పెట్రేగి పోతున్నాయని చెప్పారు .పొద్దున లేస్తే హిందూ మతం ప్రమాదం లో ఉందని చెబుతున్న వారు ఆ మతాన్ని విశ్వసిస్తున్న మెజార్టీ ప్రజలకు ఆ మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్నారని చెప్పారు హిందూమతంలోని సాధారణ ప్రజలకు ముస్లింలతోనూ క్రైస్తవులతోనూ ఏమాత్రం ప్రమాదం లేదన్నారు ఎవరి మత విశ్వాసాలతో వాళ్లు జీవన విధానం సాగిస్తున్నారని హిందూ మతంలోని మత ఉన్మాదుల వల్లే హిందూ మతం ప్రమాదంలో ఉందన్నారు కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రంగరాజన్ పై జరిగిన దాడిని స్వయంగా సీఎం ఫోన్లో మాట్లాడి ఖండించినట్లుగానే రాష్ట్రంలో జరిగిన కుల దురహంకారుల హత్యలసందర్భంగా బాధితులకు అండగా నిలబడగలిగితే ప్రభుత్వం పట్ల పేదలకు ఒక మేరకు నమ్మకం కలుగుతుందన్నారు కానీ ఆ పాత్ర ప్రభుత్వం నిర్వహించటం లేదన్నారు దీంతో ప్రభుత్వ స్వభావం కూడా విధితమవుతుంది రంగరాజన్ పై భౌతిక దాడికి పాల్పడిన ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా జీవితాంతం జైలులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలి రాష్ట్రంలో మతోన్మాద ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం పౌర సమాజం అడ్డుకోవాలి ప్రతిఘటించాలి ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, జనవిజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి కృష్ణాజీ ,డిబి ఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, ఎన్పిఆర్డి రాష్ట్ర అధ్యక్షులు కే వెంకట్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, చినుకు సంస్థ డైరెక్టర్ పి ఎన్ మూర్తి, దక్షిణ భారతదేశ రాజకీయ సమైక్య జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రషీద్ ద్రవిడ, కెవిపిఎస్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం దశరథ్ బి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో పైసలిస్తేనే... పదవులు వస్తున్నట్లు ఆరోపణలు ..!

**● పని చేయకున్నా పర్లేదు.. జిల్లా పదవులు వాటంతట అవే వరిస్తాయా...?**

**● రాష్ట్ర బిజెపి పార్టీలో ఏం జరుగుతుంది?**



**మహబూబాబాద్ ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో బిజెపి పార్టీని నమ్ముకుని అహర్నిశలు పార్టీ కోసం పని చేసిన నాయకులను పట్టించుకునే నాధుడే లేదని,రాష్ట్ర బిజెపి నాయకత్వంపై జిల్లా,మండల, క్షేత్రస్థాయి నాయకుల ఆరోపణలు విన బడుతున్నాయి.ఈ మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్రంలో 23 జిల్లాల పార్టీ అధ్యక్ష పదవులను ప్రకటించిన రాష్ట్ర పార్టీ ,అనంతరం రాష్ట్రంలో పదవులను నాయకులకు కట్ట పెట్టడంలో అవినీతి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లా బిజెపిలో అధ్యక్ష పదవి ప్రకటించిన నాటి నుంచి చాప కింద నీరులా పార్టీ అవినీతి కూపంలోకి కూరుకపోయినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినబడుతున్నాయి.దీనిపై తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకులు కష్టపడి పనిచేసిన వారికే పదవులు కట్టబెట్టారా..! లేక.. ! పైసలు ఇచ్చిన వారికి పదవులు ఇచ్చారా.. ! జిల్లా పదవులకు ఎంత క్యాష్ చేసుకున్నారనే అనుమానాలు.. బిజెపి పార్టీ క్షేత్రస్థాయి నాయకులలో గుసగుసలు బలంగా వినబడుతున్నాయి .దీనిపై రానున్న రోజుల్లో పూర్తి ఆధారాలతో మరింత సమాచారంతో ఆ నాయకులు బయటకు రాబోతున్నట్లు సమాచారం.ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో బిజెపి రాష్ట్ర, జిల్లా పార్టీలో లుక లుక లు బహిరంగంగా వినబడటంతో ఆ పార్టీ భవిష్యత్తు ఏమిటో అని పలువురు చర్చించు కుంటున్నారు. మరి కొన్ని రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న తరుణంలో బిజెపి జిల్లా పదవులలో ఆరోపణల మధ్య రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కూడా నేడో.. రేపో..వారంమో అంటూ రోజులు వెళ్లి దీస్తూ ఆ నాయకులు రోజుకో మాట వెలువడుతున్న తరుణంలో రాష్ట్ర బిజెపి పార్టీలో అంతర్లీనంగా ఏం జరుగుతుందో.. అని పలువురు పలు అనుమానాలతో చర్చించు కుంటున్నారు. దీనిపై పార్టీ ప్రక్షాళన కోసం కష్టపడి పని చేసిన వారికి బిజెపి పదవులు ఇస్తే రానున్న ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అధికారం సులభతరం అవుతుందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.లేని యెడల కష్టపడి పని చేసిన బిజెపి నాయకులను పక్కకు నెట్టి, షో లాబింగ్ పర్వం చేసే నాయకులను ముందర పెడితే, పార్టీ భ్రష్టు పట్టే అవకాశం మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది . పార్టీ లో కష్టించి పని చేసే వారి ద్వారా పక్కా సమాచారం కమలంనకు అవినీతి చీడ పట్టిందని దానికి సస్య రక్షణ చేయకుంటే కమలం తెలంగాణా లో వాడి పోవడం ఖాయమని పార్టీ సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల,ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# బయ్యారం పెద్ద చెరువు సందర్శించిన పర్యటక శాఖ ఉమ్మడి జిల్లా అధికారి శివాజీ

**- చెరువు చారిత్రక ఆధారాలను వివరించిన డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్**





**బయ్యారం ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలం కోటగడ్డ సమీపంలో ఉన్న బయ్యారం పెద్ద చెరువును సోమవారం ఉమ్మడి జిల్లా పర్యాటక శాఖ ఇంచార్జి శివాజీ,జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ సందర్శించారు. చెరువు కట్టపై ఉన్న 11వ, శతాబ్దం నాటి కాకతీయ శిలా శాసనం సందర్శించి చెరువు చరిత్రను పరిశీలించారు.కట్టపై ఉన్న కట్ట మైసమ్మ, చెరువు లోతును తెలిపే తూము చెరువు మధ్యలో ఉన్న ఐ లాండ్ ను పరిశీలించి పర్యటక శాఖ అభివృద్ధికి కావాల్సిన అన్ని సదుపాయలను క్షేత్రస్థాయిలో గమనించారు. ఎకో టూరిజం అభివృద్ధికి అనువైన స్థలం గా గుర్తించి రిసార్టులు,అతిథి గృహాల పర్యాటకులకు ఎంతో ఉపయోగ పడుతుందని తద్వారా జిల్లా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు.

# సింగపురం ఇందిరని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ, ఫిబ్రవరి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీ-పిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర గారి సోదరుడు కర్రోల భాస్కర్ ఇటీవల మృతి చెందడంతో.. ఈ విషయం తెలుసుకొని, ఆదివారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సిద్ధిపేట జిల్లా చేర్యాలలోని వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి నివాళు లర్పించారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం సింగపురం ఇందిర ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూన్యూస్):** రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామం లో చాలా రోజుల నుండి అనారోగ్య కారణాలతో బాధపడుతున్న అనమల్ల రవి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రామడుగు మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు జవ్వాజి హరీష్ (మాజీ ఎంపీపీ) ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆనందగిరి సుందర ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో సంకష్టహర చతుర్దశి పూజలు





**గంగాధర, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ ఆనందగిరి సుందర శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయంలో ప్రతీ మాసములో ఆనంద్ గిరి సుందర ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ ధర్మకర్తలు శ్రీరామ్ శ్వేత మధుకర్ గార్ల చేత సంకష్టహర చతుర్దశి పూజలు నిర్వహించినారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదం తీసుకుని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా నామినేషన్ వేసిన అమరవాది లక్ష్మీనారాయణ





**గంగాధర ఫిబ్రవరి 17(పీసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షునిగా పోటి చేసే శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ గారిని బలపరిచి నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి ఇవ్వడం జరిగింది.గౌరవ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులందరు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ గారికి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరుకుంటున్నాం. ఇట్టి కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు రాజేందర్ నగునూరి అధ్యక్షులు పట్టణ ఆర్య వైశ్య సంఘం కరీంనగర్.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం





**గంగాధర ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ఉమ్మడి మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందరెడ్డి వూట్కూరి గారి గెలుపే లక్ష్యంగా చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండలం మంగపేట గ్రామంలోని GVR ఫంక్షన్ హాల్ లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్. మేడిపల్లి సత్యం కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

**జగిత్యాల,ఫిబ్రవరి 17 ( పిసిడబ్ల్యూ న్యూస్ ):** హెడ్ కానిస్టేబుల్ నుండి ARSIగా పదోన్నతి పొందిన సయ్యద్ తకిఉద్దీన్ కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. జిల్లా ఆర్మ్డ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ తకిఉద్దీన్ కి హెడ్ కానిస్టేబుల్ నుండి ARSI గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ARSI పదోన్నతి చిహ్నం స్టార్ ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన మీరు రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.అదనపు ఎస్పి భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



# అందరి సహాయ సహకారాలతో ఈ స్థాయికి ఎదిగినాను: డిసిటిఓ మాదయ్య వెల్లడి...



**కరీంనగర్,ఫిబ్రవరి17 (పీసీడబ్ల్యూ న్యూస్):** సోమవారం రోజు కరీంనగర్ పట్టణంలో టీఎన్జీవోస్ ఉద్యోగ భవన్ లో వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయం ఆవరణములో జరిగిన జాయింట్ కమిషనర్ వాణిజ్య పనుల శాఖలు మేనేజర్ గా పనిచేస్తున్న మాధయ్య పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వాణిజ్య పనుల శాఖ లో పనిచేస్తున్న ఉద్యోగ సోదర సోదరీలు అందరూ కలిసి మెలిసి ఉంటూ ఈ శాఖలో పని చేసేటప్పుడు ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ తేవడానికి ప్రతి ఒక్కరు ఎంతో కృషి చేస్తున్నారు అలాంటప్పుడు ఈ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలన పరిష్కరించటంలో తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ రజ్వి ఎంతో కృషి చేస్తున్నారు మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించడానికి కృషి చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరినారు ఈ సందర్భంగా మేనేజర్ మాదయ్య 60వ సంవత్సరం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాధయ్య మాట్లాడుతూ ఈ శాఖలో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు ప్రతి ఒక్కరు నాకు సహకరిస్తున్నారు అలాంటివారికి నా తరఫున వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను మాధయ్య అన్నారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ ఇంచార్జ్ జాయింట్ కమిషనర్ కే రవి కుమార్ డిప్యూటీ కమిషనర్ మధుసూదనాచారి అసిస్టెంట్ కమిషనర్ లు కవిత చరణ్ శైలజ డి సి టి ఓ లు తిరుపతి కరీంనగర్ ఉమ్మడి జిల్లాల తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు జి బిక్షపతి జగన్మోహన్ రెడ్డి మహమ్మద్ సలావుద్దీన్ అనిల్ కుమార్ ప్రవీణ్ రెడ్డి ముప్పిడి శ్రీనివాస్ రజిత అనిత సునీత కృష్ణవేణి మహమ్మద్ అహ్మద్ హుస్సేన్ సాయిలు శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోతుల బెడదను అరికడదాం

- ఎవరికి తోచిన సహాయం వారు అందివ్వండి
- అందరం కలిసి మెలిసి పనిచేద్దాం
- కోతులు నుండి గ్రామస్తులను కాపాడుదాం



**ఖానాపూరం, ఫిబ్రవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉన్నందున గ్రామస్తుల సహకారంతో వాటిని పట్టించే ఏర్పాట్లు చేయదలిచాము. అందుకు గాను గ్రామస్తులు ఎవరికి తోచిన సహాయం వారు, (ఖచ్చితంగా ఇంత ఇవ్వాలని డిమాండు లేదు) చేసి, కోతులు పట్టించేందుకు సహకరించగలరని మనవి.ఇందుకు గాను "నేడు అనగా! 18/02/2025 రోజు ఉదయం 8 గంటలకు మన ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సమావేశమై తదుపరి కార్యాచరణ గురించి చర్చించదలిచాము.. కావున వీలు చేసుకుని వచ్చి, మీ అమూల్యమైన సలహాలు, సూచనలు చేయగలరని మనవి అని గ్రామానికి చెందిన యువకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మహా శివరాత్రికి ఆలయాలలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**హనుమకొండ, ఫిబ్రవరి 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 26వ తేదీన మహా శివరాత్రి ఉత్సవాలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ దేవాలయాలైన హనుమకొండ లోని శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం తో పాటు మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయాలలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. మహాశివరాత్రి నేపథ్యంలో ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని, విద్యుత్తు సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, అదేవిధంగా మహిళా భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఎక్కువ గనుక మహిళా పోలీస్ సిబ్బంది ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆలయాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఆలయాలలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటల పాటు పారిశుద్ధ్య నిర్వహణ చేయాలని, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మహా శివరాత్రి ఉత్సవాల సంబంధించిన పోస్టర్లను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులతో పాటు వేయి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, ఇతర వేద పండితులు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**బయ్యారం, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో ఇరుసులాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాల (వసతి గృహం)ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహంలో కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు.స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో మాట్లాడారు.మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలని నాణ్యమైన ఆహార పదార్థాలను వెంట వెంటనే తయారు చేసి అందించాలన్నారు. సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలన్నారు. పిల్లలకు షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు.వారి యొక్క వ్యక్తిగత వివరాలు ఆరోగ్యం, విద్య విషయాలపై ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలన్నారు.భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వసతి గృహాల పరిసరాలలో సానిటేషన్ చేస్తూ పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలోకలెక్టర్ వెంట సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# మళ్ళీ సారే కావాలనుకుంటన్న యావత్తు తెలంగాణా ప్రజానీకం

- జన హృదనేతకు జన్మదిన శుభాకాంక్షలు





**గంగాధర ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంమాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ బిఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీ ఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా బోయినిపల్లి మండల కేంద్రంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి మొక్కలు నాటి, కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతు బంధువు, హరిత ప్రేమికుడు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి వృక్షార్చన ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషకరంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు.కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో చాలా నష్టానికి గురవుతుందని విమర్శించారు.కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం ఆనందదాయకంగా ఉందని చెప్పారు.ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

# ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణి

- ఎన్ని ఆటంకాలు వచ్చిన గమ్యాన్ని చేరాలి: డాక్టర్ శంకర్





**ఖానాపురం, ఫిబ్రవరి 17,(పీసీడబ్ల్యూ న్యూస్):** అశోక్ నగర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ (ఎన్.ఎఫ్.హెచ్.సి.) ఫౌండేషన్ సంస్థ వారి మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ ఆరోగ్యం పై, కెరీర్ గైడెన్స్, ప్రేరణ సదస్సు నిర్వహించి, పదవ తరగతి పాలిటెక్నిక్, జూనియర్ కాలేజీ ఎంట్రన్స్ పరీక్షల స్టడీ మెటీరియల్స్, స్వామి వివేకానంద, పెన్స్, అబ్దుల్ కలాం, వివిధ పుస్తకాలు విద్యార్థులకు మరియు విద్యాలయం లైబ్రరీ కి ఉచితంగా పంపిణి చేసారు.అని స్పెషల్ ఆఫీసర్ పి.మేనక తెలియజేసారు.ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ (జనరల్ ఫిజిషియన్, ఎమ్.డి.,ఎమ్.బి.బి.ఎస్) ఆరోగ్యం పై అవగాహనా, రోజువారీ వ్యాయామం, మంచి అలవాట్లు గూర్చి వివరిస్తూ, ఉపాధ్యాయులు మరియు తల్లితండ్రులు ఎప్పుడు గౌరవించాలని, జీవితంలో ఎన్ని ఆటంకాలు వచ్చిన గమ్యాన్ని చేరేలా నిరంతరం ప్రయత్నం చేయాలని, ఐఐటి, నీట్, వివిధ పరీక్షల అవగాహనా చేసుకొని, పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రణాళిక చేసుకోవాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ పి.మేనక మాట్లాడుతూ ఫౌండేషన్ సేవలను కొనియాడుతూ,విద్యార్థినులు మంచి భవిష్యత్ కోసం కొన్ని సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ పి. మేనక, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ముస్తాక్ అలీ బిజెపికు కోవర్టుగా ఉన్నట్టు మనకు కనిపిస్తుంది

- మైనార్టీ ఓట్లను చీల్చి చేసి బిజెపి అభ్యర్థిని సపోర్ట్ చేయడానికి, సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ బల పరచిన అభ్యర్థిని ఓడించడానికి ప్రయత్నం...




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రెహమాన్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. ఇండిపెండెంట్ గ్రాడ్యుయేట్ ఏం.ఎల్.సి అభ్యర్థిగా పోటీచేస్తున్న మహమ్మద్ ముస్తాక్ అలీ తన ఎన్నికల అఫిడవిట్ లో మొహమ్మద్ ముస్తాక్ అని చూపెట్టుకున్నారు, కానీ కొన్ని నెలల క్రితం వరకు ఫేస్బుక్ లో, సోషల్ మీడియాలో మాత్రం ముస్తాక్ అలీ ఖాన్ అని చెప్పుకొన్నారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారానికి సంబంధించిన పాంప్లెంట్లలో, ఫ్లెక్సీలలో డాక్టర్ ముస్తాక్ అలీ పీహెచ్డీ అని చూపెట్టుకుంటున్నాడు .ఇది ఇలా ఉంటే తన పీహెచ్డీ డాక్టరేట్ సంబంధించిన వివరములు గ్రాడ్యుయేట్ ఏం.ఎల్.సి అభ్యర్థిగా తాను వేసిన నామినేషన్ లో మాత్రం పేర్కొనలేదు. ఆయనకు అసలు పిహెచ్డి డిగ్రీ ఉందా.. లేక అది ఫెక్ ముచ్చటానా.. లేకపోతే మైనారిటీలను మభ్య పెట్టడానికి అలా అబద్ధపు ప్రచారాలు చేసుకొంటున్నారా అనే దానిని గ్రాడ్యుయేట్స్ ఒకసారి ఆలోచన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ముస్తాక్ అలీ బిజెపి కు కోవర్టుగా ఉన్నట్టు మనకు కనిపిస్తుంది. మైనార్టీ ఓట్లను చీల్చి చేసి బిజెపి అభ్యర్థిని సపోర్ట్ చేయడానికి, సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ బల పరచిన అభ్యర్థిని ఓడించడానికి ప్రయత్నం చేస్తున్నట్టు మాకు అనుమానములు ఉన్నాయి. ఎందుకంటే ఆయన ఎన్నికల ప్రచార సాధనాల్లో తన పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకొని మరి తాను ప్రచారం చేసుకొంటున్నారు, ఒక వేళ అలా పెట్టుకోవాలంటే పీహెచ్డీ చేసి ఉండాలి.పీహెచ్డీ చేయాలంటే దానికి నెట్ సెట్ క్వాలిఫై కావాలి ఫస్ట్ పాయింట్, రెండవది యూనివర్సిటీల ఎంట్రెన్స్ క్వాలిఫై కావాలి, మూడోది ఆర్టికల్స్ రాయాలి మరియు పేపర్ పబ్లిక్ చేయాలి, నాలుగోది పరిశోధన గ్రంథం రాయాలి, ఐదవది గత మూడు నుంచి ఐదు సంవత్సరాలు దీనికి సంబంధించిన ఒక గైడ్ తోడు చాలా ఇంపార్టెంట్.లక్ష్య ఫౌండేషన్ ద్వారా లక్ష్య ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజేత జట్టుకు ఇవ్వాల్సిన లక్ష రూపాయల బహుమతి చెక్కును సోషల్ మీడియా లో ప్రదర్శించారు, కానీ ఆ అకౌంట్ వివరములు తన గ్రాడ్యుయేట్ ఏం.ఎల్.సి అభ్యర్థిగా వేసిన నామినేషన్ లో మాత్రం చూపెట్టుకోకపోవడం వింతగా ఉంది. ఫౌండేషన్ కు తాను ప్రెసిడెంట్ అని ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్నప్పుడు ఆ ఫౌండేషన్ అకౌంట్ కు సంబంధించిన వివరములు ఎన్నికల అఫిడవిట్ లో ఎందుకు చూపెట్టలేకపోయారు.. ఆ అకౌంట్ అసలు నీది కాదా నువ్వు లక్ష్య ఫౌండేషన్ నీదే కదా.మైనార్టీ సోదరులారా ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మీ అమూల్యమైన మొట్టమొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నామినేషన్ వేసే సమయంలో ఇండిపెండెంట్ కాండిడేట్ ముస్తాక్ అలి కు మద్దతుగా ఏం.ఐ.ఏం పార్టీ మాజీ డిప్యూటీ మేయర్ మరియు ఏం.ఐ.ఏం కార్పొరేటర్లు తోడుగా ఉన్నారు. ప్రచారం కోసం వీరందరూ అతి తక్కువ శాతం ఉన్న ముస్లిం మైనారిటీ గ్రాడ్యుయేట్ లను మాత్రమే కలవటం వెనక వారు ఓట్లు చీల్చి బి.జే.పి ను గెలిపించి సెక్యులర్ పార్టీని ఒడిచే కుట్ర దాగి ఉంది. అందుకోసమే వాళ్ళ అధినేత అసదుద్దీన్, అక్బరుద్దీన్ మరియు మజ్లిస్ టౌన్ ప్రెసిడెంట్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ ఇండిపెండెంట్ కాండిడేట్ నకు సపోర్ట్ చేస్తున్నారు.అలాగే ముస్లిం గ్రాడ్యుయేట్ అసోసియేషన్ కూడా బేషరతుగా ఇండిపెండెంట్ క్యాండిడేట్ కు మద్దతు పలకడం లో అనేక అనుమానాలున్నాయి.అయితే ముస్తాక్ అలి పిహెచ్డి చేసినట్లయితే ఆ సర్టిఫికెట్ ను కనీసం ఏం.ఐ.ఏం కు ముస్లిం గ్రాడ్యుయేట్ అసోసియేషన్ వాళ్లకు చూపేటిన్నారా లేదా.. ముస్తాక్ అలీ ఒక వేళ నిజంగానే పీహెచ్డీ చేసినట్లైతే తన డాక్టర్ సర్టిఫికెట్ ను ప్రజల ముందు ప్రెస్ మీట్ పెట్టి చూపించిన తర్వాతే మైనారిటీ గ్రాడ్యుయేట్ ల నుంచి ఓట్లు అడగాలి.. ఎందుకంటే మీరు మైనారిటీలకు అబద్ధాలు చెప్పి తప్పు దోవ పెడుతున్నారు. కావున మీరు ఎత్తి పరిస్థితుల్లో ఆ సర్టిఫికెట్ ను అందరికీ చూపించాలి లేకపోతే నేను పిహెచ్డి చేయలేదు అని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి సాక్షిగా మీరు ప్రజలకు క్షమాపణ చెప్పాలి.మైనార్టీలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా మైనారిటీ లకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కావాలంటే కేవలం ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డితోనే సాధ్యం కాబట్టి మీరందరూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత తో కూడిన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నేను మైనారిటీ గ్రాడ్యుయేట్స్ ని విజ్ఞప్తి చేస్తున్నాని చెప్పారు,అబ్దుల్ రెహమాన్ మాజీ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్ అలాగే ఈ కాంగ్రెస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖలీం యూత్ కాంగ్రెస్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ మీరజా అతిఫ్ బైగ్, డిస్టిక్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జమీల్ మరియు నాయకులు పాల్గొన్నారు.



## వెదిర గ్రామములో పట్టబద్రుల ఇంటింటికి వెళ్ళి కలిసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు...

**కరీంనగర్ జిల్లా ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం వెదిర గ్రామములో పట్టబద్రుల ఇంటింటికి వెళ్ళి కలిసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ఈ నెల 27వ రోజున జరిగే కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ నియోజక వర్గం పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎలెక్షన్ లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా వి.నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినారు, మేము ఈరోజు పట్టబద్రులను కలుసుకొని వి. నరేందర్ రెడ్డికి బలపరచి మొదటి పాదాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది, నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపిస్తామని పట్టబద్రులు తెలిపారు, వెన్నరాజమల్లయ్య, గొల్లపెల్లి అంజయ్య. టి.నారాయణ, కె.మోహన్, కె. కళ్యాణ్, బి. అంజయ్య, బి.రాకేష్ పాల్గొన్నారు.

## ఉద్యమ రథసారథి కెసిఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వీర్ల వెంకటేశ్వరరావు



**రామడుగు,ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత,కల్వకుంట చంద్రశేఖర రావు ఎర్రవెల్లిలోని వారి స్వగృహంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు

## హనుమకొండ టీచర్స్ కాలనీ ఫేస్-2లో వైబ్ డిజైనరీ బోటిక్ ఘనంగా ప్రారంభం












**హనుమకొండ, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలో వైబ్ డిజైనరీ బోటిక్ ఘనంగా ప్రారంభమైంది. హనుమకొండ టీచర్స్ కాలనీ ఫేస్ -2 లో శనివారం వైబ్ డిజైనరీ బోటింగ్ డైరెక్టర్ ప్రభా రెడ్డి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. నగర ప్రజలకు, ముఖ్యంగా మహిళా మణులకు ఇప్పటి ట్రెండు కు అనుగుణంగా.. న్యూ డిజైన్స్ తో కూడిన కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ వర్క్ తో పాటు మెటీరియల్ అందుబాటులోకి తీసుకొచ్చామని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైబ్ డిజైనరీ బోటిక్ నిర్వాహకులు ప్రభా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సంతోష్, ఆశా, కాలనీవాసులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి: రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు



**జగిత్యాల,ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చెయ్యాలని మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకత్వానికి దిశా నిర్దేశం చేశారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో సోమవారం జిల్లాలోని వివిధ హెూదాల మహిళా సంఘాల బాధ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ జిల్లాలో సభ్యత్వం నమోదు ప్రక్రియను వేగవంతం చెయ్యాలని సూచించారు. ప్రస్తుతం సభ్యత్వం నమోదు ఆశించిన స్థాయిలో ఉందని, కానీ దేశంలోనే తెలంగాణ మహిళ కాంగ్రెస్ విభాగం ను ముందు వరుసలో నిలబెట్టేందుకు మరింత కృషి చెయ్యాల్సిన అవసరం ఉందనే భావనతో మరింత సభ్యత్వ నమోదును పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని వివిధ హెూదాల్లో ఉన్న మహిళా కాంగ్రెస్ బాధ్యులు తమ తమ టార్గెట్ ను పూర్తి చేయాలనీ సూచించారు. కరీంనగర్, జగిత్యాల ఇంచార్జి సుగుణ, పట్టణ మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనిత తో పాటు కోరుట్ల, మెట్ పెల్లి మహిళా కాంగ్రెస్ బాధ్యులు కవిత , హరిత, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సోగ్రాభి పెగడపెల్లి మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం



**రామడుగు,ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకుకరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతుగా రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్, కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి కరీంనగర్ జిల్లా సెక్రటరీ కవిత రాజు ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, తడగొండ హనుమంతు డైరెక్టర్స్ స్వామి ఎల్లన్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుపురం పర్శంగౌడ్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ మాణిక్యం రాంరెడ్డి పవన్ మారుతి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

- భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ.నాయకులు. కార్యకర్తలు
- చిట్యాల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్





**చిట్యాల, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ కేక్ కట్ చేసి, మిఠాయి పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. పటాసులు కాల్చుతూ జై బీఆర్ఎస్ , జై కేసీఆర్, అంటూ నినాదించారు. అనంత మండల కేంద్రంలోని చిట్యాల సివిల్ దవఖానాలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడారు..రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు.తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తూరి రాజిరెడ్డి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు మండల యూత్ అధ్యక్షులు టౌటం నవీన్.మహిళా అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క.శ్రీదేవి ఎరుకొండ రాజేందర్.మడికొండ రవీందర్ రావు .కట్రేవుల కుమార్ సాద మల్లయ్య నాగరాజు పాండ్రాల విరాస్వామి చిలుముల రమణ చారి. దుదిపాల తిరుపతి రెడ్డి. పెరుమడ్ల రవీందర్ ఏరుకొండ రఘు వెంకట్ నాయక్ .పల్లే శశిధర్ రెడ్డి దామర రాజు.రాకేష్ భానోత్ శ్రీనివాస్ నాయక్ పోషాల రాజు నరేష్ మొగిలి కట్టేకొల్ల పెద్ద రాజు. సాదా రాజు.కుస ప్రశాంత్ కట్కూరి రాజేందర్.అశోక్ ప్రశాంత్ పార్టీ నాయకులు మహిళా నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత జన్మదిన వేడుకలు

**రామడుగు, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జాతి పిత,మాజి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ పుట్టినరోజు పురస్కరించుకొని రామడుగు మండలం లోని వెలిచాల గ్రామంలోని ప్రశాంత్ భవన్లో పిల్లల మధ్య కేక్ కట్ చేసి వారికి నిత్యవసర సరుకులు, పండ్లు పంపిణీ చేసి, తదనంతరం మొక్కని నాటిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, రామడుగు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు మామిడి తిరుపతి,గంట్ల వెంకట్ రెడ్డి, పూడూరి మనెమ్మ మల్లేశం,వైస్ చైర్మన్ చాడ ప్రభాకర్ రెడ్డి,మాజి జిల్లా రైతుబంధు సభ్యులు వీర్ల సంజీవరావు,మాజి సర్పంచులు పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్, చాడ ప్రసన్న చంద్రశేఖర్ రెడ్డి, గుండి మానస ప్రవీణ్, చిలుముల రజిత ప్రభాకర్, సైండ్ల కవిత కరుణాకర్,జవ్వాజి శేఖర్, చంద్ర రెడ్డి,ఎడవల్లి మల్లేశం, జూపాక తులసిప్రియ మునిందర్,మాజి ఎంపీటీసీ వంచ మహేందర్ రెడ్డి, దొబ్బల మధు, మాజి రైతు బంధు సభ్యులు జూపాక కరుణాకర్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మండలంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ పుట్టినరోజు వేడుకలు మండలకేంద్రంలో మండల అధ్యక్షులు గంప వేంకన్న ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అన్నదానం,స్వీట్లు పండ్లు పంపిణీ చేసి టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గూడెల్లి అంజనేయులు, న్యాత సుధాకర్,బోయిని బాలయ్య, గొల్లపల్లి రవి, సందవేని ప్రశాంత్,పాలేపు అజయ్ పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

**మఠంపల్లి,17(పీసీడబ్ల్యూ న్యూస్):**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు సోమవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణా చార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోత్తముగా నిర్వహించ బడినది. ఈ కల్యాణంలో పాల్గొన్న దంపతులు నోముల వెంకట సుబ్బారావు నాగేశ్వరి దంపతులు అను వారలు పాల్గొన్నారు.

## శ్రీరామ సేన జాతీయ అధ్యక్షుడు ప్రమోద్ ముర్తలిక్‌కు రమణారావు శుభాకాంక్షలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని బెల్గోవ్‌లోని బెల్గాం క్లబ్‌లో అన్నా సాహెబ్ పాటిల్ కుమారుడు శివం గౌడ వివాహం కోమల్‌తో జరిగిన సందర్భంగా శ్రీరామ సేన జాతీయ అధ్యక్షుడు ప్రమోద్ ముర్తలిక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ కేవీ రమణారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనతో పాటు ఉదయ్ కుమార్, శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లింగం, రవి, జయ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు లయన్ డాక్టర్ కేవీ రమణారావు పేర్కొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి పుట్టినరోజు వేడుక

**- పాల్గొన్న మాజీ మేయర్ అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్, భూక్య సుమన్**





**మేడ్చల్,ఫిబ్రవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినం పురస్కరిం చుకొని వారి నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల్లో బోడుప్పల్ నగరపాలక సంస్థ ప్రముఖులు తోటకూర అజయ్ యాదవ్, పోగుల నరసింహారెడ్డి, కొత్త కిషోర్ గౌడ్, భూక్య సుమన్, కొత్త చందర్ గౌడ్, చీరాల నరసింహ, రంగ బ్రహ్మన్న గౌడ్, జక్కా రాములు, రాపోలు ఉపేందర్, సునీల్, తదితరులు పాల్గొని శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొన్నేలో అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్

**బచ్చన్నపేట,ఫిబ్రవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):**మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన బడకోలు రమేష్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అత్యక్రియల గాను ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సాయం అందించినందుకు కోడూరు శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు ఉమ్మెంతల అనంతరెడ్డి, వంచ కిష్టారెడ్డి, పంచ లింగారెడ్డి, బడకోలు లింగారెడ్డి, ఉప్పల్ రెడ్డి, లింగాల శ్యాంసుందర్ రెడ్డి, మల్లారెడ్డి, మైపాల్ రెడ్డి, క్రాంతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం చేయండి

**● చేను ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి ● పాపటపల్లి రైల్వే స్టేషన్లో 60 ఏండ్ల చెట్టుని అక్రమంగా నరికి అమ్ముకున్న వారిపై చర్యలు చేపట్టాలి**




**ఖమ్మం, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పాపటపల్లి గ్రామానికి చెందిన కొదుమూరి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో కొదుమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సొంత గ్రామం పాపటపల్లి అయిన్నప్పటికీ హైదరాబాద్ లో జీవిస్తున్నానన్నారు. పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల మా భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వసం చేశారని ఆరోపించారు. అధికారులు ఫెన్సింగ్ ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అదేవిధంగా పాపటపల్లి రైల్వే స్టేషన్ లో 60 ఏండ్లుగా ప్రయాణికులకు నీడనిచ్చే చెట్టును అక్రమంగా నరికి మా చేను ఫెన్సింగ్ ను ధ్వసం చేసి తద్వారా రవాణా చేశారని ఆరోపించారు. జిల్లా అధికారులు, ఫారెస్ట్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణచేసి న్యాయం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతివ్వండి

**● బీజేపీ నేతల విస్తృత ప్రచారం**





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గన్నేరువరం మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టభద్ర ఓటర్లను కలిసి బీజేపీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలను శాసనసభలో వినిపించడానికి అంజిరెడ్డికి మద్దతివ్వాలని కోరారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందిందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం బీజేపీతోనే సాధ్యమని, బీజేపీ బలపర్చిన అభ్యర్థికి ఓటువేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి చంద్ర రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మండల్ ఇంచార్జి పుల్లెల రాము, మచ్చ బాలరాజు, బీజేవైఎం నాయకులు వినయ్, చందు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని మంత్రికి వినతి పత్రం



**పెద్దపల్లి,ఫిబ్రవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ , పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దూదిళ్ళ శ్రీధర్ బాబుని శాసనసభ్యులు విజయ రమణ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ బానుప్రసాద్ , ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ దాక తొలి , మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అందరికీ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలాన్ని అందరికీ వర్తింపచేయాలనికేవలం ఎఫ్ఐఆర్ ఉన్న వాళ్ళకి కాకుండా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి నష్టపోయిన ఉద్యమకారులను కూడా గుర్తించి అందరికీ న్యాయం చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్రం వస్తేనే మన నీళ్లు , నిధులు , నియామకాలు మనకు వస్తాయని తమ జీవితాలను త్యాగం చేసి ఉద్యమంలో 13 ఏళ్లు అన్ని పక్కన పెట్టి కేవలం తెలంగాణ రాష్ట్రం కోసమే పని చేశామని అన్ని రకాలుగా నష్టపోయి జీవితాలే భారంగా ఉద్యమకారులు అందరు బతుకుతున్నారని వారి బ్రతుకులు చూసిన ఎఐసిసి అగ్ర నాయకురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి భూమి, పెన్షన్ ఇస్తామని చెప్పడం హర్షణీయమని చెప్పారు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ,సీఎం రేవంత్ రెడ్డి మీదనే ఉద్యమకారులు అందరూ ఆశలు పెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం , ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్ , రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్ , కాసరపు ఐలయ్య గౌడ్ , బోగె సురేష్ , జనగామ రవి , గోగుల రాజిరెడ్డి , దబ్బట చంద్రకళ , అట్టి పెల్లి రాజు , గాజుల శివ శంకర్ , జంగెం కొమురయ్య , కొడూరి రాజవీర్ గౌడ్ ,జిన్క సంతోష్ , తొట్ల రాములు , అమ్ముల మల్లయ్య , పత్తి తిరుపతి రెడ్డి ,ఓదెల రాజు , రౌతు సందీప్ , కంకటి శ్రీనివాస్, పెంచాల మల్లయ్య , దామ సది తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల ఆద్వర్యంలో వినూత్నంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**కోరుట్ల, 17(పీసీడబ్ల్యూ న్యూస్):**కోరుట్ల మండలం పైడిమడుగు గ్రా మంలో బీడీ కార్మికులు వినూత్నంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.దేశంలో మొట్టమొదటి సారి తెలం గాణ రాష్ట్రంలో బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దే అని బీడీ కార్మికులు కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపి వినూత్నంగా మల్ల సారె కావాలి – కేసీఆర్ సారె రావాలి అని నినాదిం చారు.

## జర్నలిస్టులు ఇక ఉద్యమాలకు సిద్ధం కావాలి

**● జర్నలిస్టులకు కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి**

**● ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు డిమాండ్ ● ఇళ్ల స్థలాల కేటాయింపులో నిర్లక్ష్య వైఖరికి చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు**






**ఖమ్మం, ఫిబ్రవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల స్థలాన్ని తక్షణమే జర్నలిస్టులకు అప్పగించి స్థలాలను పంపిణీ చేయాలని, అందుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేయాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధికారులను డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారని, గత సర్కార్ జర్నలిస్టులకు 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసి జీవోను విడుదల చేసిందని, కానీ రోజురోజుకు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం హౌసింగ్ సొసైటీ కి తక్షణమే భూమిని అప్పగించి జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు జర్నలిస్ట్ యూనియన్లు, హౌసింగ్ కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీతో సమన్వయంగా వ్యవహరించి సమస్య పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. సభ్యత్వాలు రాని జర్నలిస్టులకు తక్షణమే సభ్యత్వాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాల సాధన కోసం ఇకపై దశల వారి ఆందోళనలు నిర్వహించాలని, అందుకు అవసరమైన జేఏసీ ని ఏర్పాటు చేయాలని కోరారు. దశలవారి ఉద్యమం లో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన చొరవ మూడు యూనియన్లు, హౌసింగ్ కమిటీ తీసుకోవాలని సూచించారు. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల భూమిని జర్నలిస్టులకు అప్పగించే అంశంలో తీవ్ర నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా జర్నలిస్టులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.టి జె ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సీనియర్ డెస్క్ జర్నలిస్టులు నారాయణ రావు, ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే జానీ పాషా, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, మేడి రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సూర్య బ్యూరో సత్యనారా యణ, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, శ్రీదేవి, జర్నలిస్టు నాయకులు సంతోష్, శ్రీనివాస్, పానకాలరావు, తిరుపతి రావు, గోవింద్, వెంకటరెడ్డి, హుస్సేన్, వెంకటాద్రి, నాగేష్, గణేష్, సూర్య, శ్రీధర్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఉపేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 20న తెలంగాణ అమరుడు సిరిపురం యాదయ్య వర్ధంతి..

**● స్మారక సమితి చైర్మన్ ప్రొఫెసర్ తాటికొండ వెంకట రాజయ్య..**

**హైదరాబాద్,ఫిబ్రవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అమరుడైన సిరిపురం యాదయ్య వర్ధంతి సభ ఈనెల 20న ఓయూ ఎన్సీసీ గేటు వద్ద నిర్వహిస్తున్నామని సిరిపురం యాదయ్య స్మారక సమితి చైర్మన్ ప్రొఫెసర్ తాటికొండ వెంకట రాజయ్య పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ పోరాటంలో భాగంగా 2010 ఫిబ్రవరి 10వ తేదీన ఓయూ విద్యార్థుల పిలుపు మేరకు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో ముట్టడి చేసి నిర్బంధం చేశారని గుర్తు చేశారు. ఎగిసిపడుతున్న ఉద్యమస్ఫూర్తిగా సిరిపురం యాదయ్య తన అమరత్వం తోనైనా తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలని విద్యార్థుల నిర్బంధించిన పోలీసుల ఎత్తుగడను చిత్తు చేయడానికి పెట్రోల్ పోసుకొని ఎన్సిసి చౌరస్తా వద్ద జై తెలంగాణ అంటూ పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని పోలీసుల వైపు సిరిపురం యాదయ్య నిప్పురవ్వ గా దూసుకెళ్లారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మబలిదానం చేసుకున్న సిరిపురం యాదయ్యకు ఘనమైన నివాళులర్పించడానికి ఈ నెల 20న ఎన్సిసి గెట్టి వద్ద వర్ధంతి సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మేధావులు కవులు కళాకారులు పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు తెలంగాణ ఉద్యమ పోరాట నాయకులు కళాకారులు విద్యార్థి సంఘాలు మహిళా సంఘాలు తెలంగాణ పద్మశాలి సమాజం కదిలి వచ్చి అమరత్వం పొందిన సిరిపురం యాదయ్యకు నివాళులర్పించాలని కోరారు. అలానే ఉస్మానియా యూనివర్సిటీ ఎన్సిసి మెయిన్ గేటు వద్ద యాదయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైస్ మిల్ హమాలీల కూలి రేట్లు పెంపు

**● జిల్లాలో ఎక్కడ లేని విధంగా రామగుండం అమాలి కూలి రేట్లు పెంచుకున్నాం.. సంఘం అధ్యక్షులు పాతపెల్లి ఎల్లయ్య**




**గోదావరిఖని,ఫిబ్రవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని గౌతమి నగర్ రైస్ మిల్లుల లో పనిచేస్తున్న కార్మికులు హమాలి వర్కర్ల కూలీ రెట్లు పెంపుదల చర్చలు సఫలీకృతం అయ్యాయి. రైస్ మిల్ యజమానులు, హమాలి సంఘం అధ్యక్షులు పాతపెల్లి ఎల్లయ్య ప్రతినిధులతో జరిగిన చర్చలు సఫలీకృతం అయ్యాయని నేటి నుండి అమలు జరుగుతాయని అధ్యక్షులు పాతపెల్లి ఎల్లయ్య పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రైస్ మిల్ హమాలీ సంఘం అధ్యక్షులు పాతపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ, ప్రతి రెండేళ్లకు ఒకసారి హమాలి కూలి రేట్లు వర్కర్ల జీతభత్యాల పెరుగుదల చర్చలు యజమానులతో సానుకూలంగా సఫలీకృతం అయ్యాయని తెలిపారు. గతంలో కంటే 30శాతం అధికంగా నూతన కూలీ రెట్లు పెరుగుదల జరిగిందని డ్రైవర్ కు 2వేల రూపాయలు, వర్కర్ కు వెయ్యి రూపాయలు అదనంగా పెరిగాయని అన్నారు. గత మూడు దశాబ్దాలుగా రైస్ మిల్ యజమానులతో కార్మికులు సానుకూల చర్చల ద్వారా నూతన రేట్లు అమలు పరచుకుంటున్నామని జిల్లాలో ఎక్కడా లేనివిధంగా ఇక్కడ పనిచేస్తున్న కార్మికులకు 2500 ఓనర్స్ అమలుపరుస్తున్నామని అలాగే ప్రతి సంవత్సరం దుస్తులు అందేలా యాజమానుల తో ఒప్పందం చేసుకున్నామని పాత పెల్లి ఎల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా హామాలి కార్మికులు ఎల్లయ్యను సత్కరించారు. సారయ్య, నక్క లక్ష్మణ్, సిహెచ్ పోషం, జె పోషం, ఒదెలు, బి ఒదెలు, కొమురయ్య, స్వామి, కొమురయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.